జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 14 జూన్ 2026 పేజీలు : 14



2 లో..

## చెరువు ఆక్రమణలు ఆపాలి



### త్వరలో ఇంటిగ్రేటెడ్

## మార్కెట్ ప్రారంభం చేయకుంటే ఉద్యమం తప్పదు

**మాజీ ఎమ్మెల్యే పైళ్లశేఖర్ రెడ్డి**

భువనగిరి జూన్ 13 (ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పట్టణంలో రోడ్డు వెంట ఉన్న వీధి వ్యాపారస్తులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని గొప్ప ఆలోచనతో వెజ్ ...మిగతా 2లో

## నాగార్జునసాగర్‌లో ఘోర ప్రమాదం



3


నాగార్జునసాగర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నాగార్జునసాగర్ విజయపురి పట్టణ ఎస్ఐ సతీష్ తెలిపిన విరాల ప్రకారం పైలాన్ కాలనీ శ్మశానవాటిక సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా,ఆమె భర్త ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు,

### ఓటు హక్కును కాపాడుకోవడంలో ప్రతి

# కాంగ్రెస్ కార్యకర్త యోధుడిలా పనిచేయాలి..

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా బి ఎల్ ఎ లు అప్రమత్తంగా ఉండాలి
- రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేసుకోవడమే లక్ష్యంగా పనిచేద్దాం
- జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే ఇంటింటి సర్వేలో కాంగ్రెస్ శ్రేణులు చురుకుగా పాల్గొనాలి
- ప్రజాస్వామ్య పరిరక్షణలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర కీలకం
- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా నడుస్తుంది.





# చెరువు ఆక్రమణలు ఆపాలి

- చెరువులో మట్టిపోసి నిర్మాణాలు చేపడుతున్నారన్న ఆరోపణ
- మత్స్యకారుల జీవనోపాధికి ముప్పు: జనమోని కృష్ణ
- ఆక్రమణలు తొలగించాలని అధికారులకు విజ్ఞప్తి

చౌటుప్పల్ , జూన్ 13 ( ప్రజా జ్యోతి ):

దేవలమ్మ నాగారం గ్రామ చెరువులో మట్టిని పోసి కట్టలు ఏర్పాటు చేస్తూ నిర్మాణాలు చేపడుతున్న వారిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మత్స్యకారుడు జనమోని కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం గ్రామస్థులు, మత్స్యకారులతో కలిసి ఆయన చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జెనముని కృష్ణ మాట్లాడుతూ చెరువు శిఖం భూముల్లో కొందరు అక్రమంగా మట్టిని పోసి నిర్మాణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీంతో చెరువు విస్తీర్ణం తగ్గిపోవడంతో పాటు నీటి నిల్వ సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. వర్షాకాలంలో చెరువుకు చేరాల్సిన నీరు తగ్గిపోతే రైతులు, మత్స్యకారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. చెరువుపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాల జీవనోపాధికి ఈ ఆక్రమణలు ముప్పుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేపల ఉత్పత్తి తగ్గితే మత్స్యకారుల ఆదాయం దెబ్బతింటుందని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి చెరువు ప్రాంతంలో మట్టిని పోసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానుగు సత్తయ్య గట్టు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఇంటిగ్రెటెడ్ మార్కెట్ ప్రారంభం చేయకుంటే ఉద్యమం తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

అండ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను అన్ని వసతులతో నిర్మించడం జరిగింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల కాలం గడిచిపోయిన కూడా ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం మరియు నిర్మించిన భవనంలోని ఎలక్ట్రికల్ వైర్లు మరియు ప్రహారికి నిర్మించిన గ్రిల్స్ ను కట్ చేసి మరి దొంగలించిన వస్తువుల విలువ సుమారు 25 లక్షల రూపాయలు అని మున్సిపల్ కమిషనర్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసి వారం రోజులు గడుస్తున్నా కానీ ఇప్పటివరకు భువనగిరి శాసనసభ్యులు అతని క్యాంపు కార్యాలయ ఆవరణలోనే ఉన్నా కూడా మార్కెట్ను పరిశీలించకపోవడం మరియు దానిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తూ ఉంటే భువనగిరి పట్టణం పై అతనికి ఉన్న ప్రేమ నామ మాత్రమే అని భువనగిరి పట్టణ ప్రజలకు అనిపిస్తుందని, ఈరోజు బిఆర్ఎస్ పట్టణ నాయకులు మార్కెట్ లో ఏమేమి పోయాయో చూడడానికి మార్కెట్ తాళాలు తీయమని అధికారులను అడగగా వారు మా దగ్గర తాళాలు లేవు అని తెలియజేయడం జరిగింది కానీ కాంట్రాక్టర్ గతంలోనే తాళాలను అధికారులకు అప్పగించారని సమాచారం , అదేవిధంగా ఎమ్మెల్యే నెల రోజుల్లోపు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను రెండు సంవత్సరాల కింద ప్రారంభో త్సవం చేసి ఉంటే ప్రజల సొమ్ముతో నిర్మించిన భవనంలో ఎలాంటి దొంగత నాలు,జరిగి ఉండేవి కావున ఎమ్మెల్యే,కావాలనే గత ప్రభుత్వంలో మార్కెట్ను నిర్మించారు కాబట్టి మాజీ ఎమ్మెల్యే గారికి పేరు వస్తుందని ప్రారంభోత్సవానికి కాలయాపన చేయడం వల్ల ఇలాంటి నష్టాలు జరుగుతున్నాయి కావున అతని సొంత నిధులతో పోయిన వస్తువులను తిరిగి పొందపరిచి నెలరోజుల సమయంలో ప్రారంభోత్సవం చేయాలని



చేయని యెడల పట్టణంలోని వీధి వ్యాపారస్తులని తీసుకొని వచ్చి వారి చేత ప్రారంభోత్సవం చేపియడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణశాఖ మరియు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు , నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడుకోవడంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త యోధుడిలా పనిచేయాలి..

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా బి ఎల్ ఎ లు అప్రమత్తంగా ఉండాలి

రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేసుకోవడమే లక్ష్యంగా పనిచేద్దాం

జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే ఇంటింటి సర్వేలో కాంగ్రెస్ శ్రేణులు చురుకుగా పాల్గొనాలి

ప్రజాస్వామ్య పరిరక్షణలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర కీలకం

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా నడుస్తుంది.




నల్లగొండ జూన్ 13,(ప్రజాజ్యోతి ):

ఓటు హక్కును కాపాడుకోవడంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త యోధుడిలా పనిచేయాలి అని ఓటర్ల జాబితాలో జరిగే లోపాలు, అక్రమాలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.నల్లగొండ పట్టణంలోని ఎంఎన్ ఆర్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్స్ బీఎల్ఏలు కోసం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్, అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు..సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా నడుస్తుందన్నారు ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కును కాపాడుకోవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు.దేశవ్యాప్తంగా ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షణ కోసం పోరాడుతున్నారని

బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది అత్యంత విలువైనది ఆ హక్కును కాపాడుకోవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని రాహుల్ గాంధీ ని ప్రదాని చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు జరిగే ఇంటింటి గణనను అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, జూలై 31న విడుదలయ్యే ముసాయిదా ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎక్కడైనా పొరపాట్లు ఉంటే వెంటనే అభ్యంతరాలు దాఖలు చేయాలని మంత్రి సూచించారు.ఎన్నికలలో ఓటమి ఎప్పుడూ పోలింగ్ రోజు ప్రారంభం కాదు అని బూత్ స్థాయిలో నిర్లక్ష్యం జరిగిన రోజే ప్రారంభమవుతుంది అని పేర్కొన్నారు.ప్రతి బీఎల్ఏ తన బూత్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అత్యంత సీరియస్‌గా తీసుకొని, అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగిపోకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ మేయర్ అఫ్రస్ అలీ అమీర్, అబ్బగోని రమేష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, నగర డివిజన్లో కార్పొరేటర్లు ప్రదీప్ నాయక్, చిన్నాల జానయ్య, పున్న గణేష్, మామిడి కార్తీక్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి మరియు నియోజకవర్గ పరిశీలకులు బూత్ లెవెల్ ఏజెంట్స్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నడుస్తుందన్నారు ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కును కాపాడుకోవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. రాహుల్ గాంధీ ని ప్రదాని చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షణ కోసం పోరాడుతున్నారని, అదే స్ఫూర్తితో బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. " బీజేపీ ఓటు చోరీ మాత్రమే కాదు, సీటు చోరీ కూడా చేస్తోంది" అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థి, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్



నామినేషన్ తిరస్కరణను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. "మీనాక్షి నటరాజన్ గారు కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్న నాయకురాలు. ఆమె నిరాడంబర జీవితం గడుపుతూ ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తారు. తమిళనాడులో జన్మించి, మధ్యప్రదేశ్‌లో లోక్‌సభ సభ్యురాలిగా గెలిచిన నాయకురాలు. బీజేపీకి బలం లేని చోట మూడో అభ్యర్థిని పెట్టడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే" అని అన్నారు.ఓటర్ల జాబితాలో జరిగే లోపాలు, అక్రమాలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ఓటర్ల జాబితాలో జరిగే చిన్న పొరపాటు కూడా ఎన్నికల ఫలితాలను మార్చగలదని పేర్కొన్నారు. అందువల్ల ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అత్యంత సీరియస్‌గా తీసుకొని, అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగిపోకుండా చూడాలని సూచించారు."ఎన్నికల్లో ఓటమి ఎప్పుడూ పోలింగ్ రోజు ప్రారంభం కాదు... బూత్ స్థాయిలో నిర్లక్ష్యం జరిగిన రోజే ప్రారంభమవుతుంది" అని పేర్కొంటూ, ప్రతి బీఎల్ఏ తన బూత్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు జరిగే ఇంటింటి గణనను అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, జూలై 31న విడుదలయ్యే ముసాయిదా ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎక్కడైనా పొరపాట్లు ఉంటే వెంటనే అభ్యంతరాలు దాఖలు చేయాలని సూచించారు.నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక చరిత్ర ఉందని, కాంగ్రెస్ సిద్ధాంతాలను బలంగా నిలబెట్టిన నేలగా నల్లగొండకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. ఆ సంప్రదాయాన్ని మరింత బలోపేతం చేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో వివిధ రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లు తొలగించబడిన అంశాన్ని ప్రస్తావిస్తూ, ఉత్తరప్రదేశ్‌లో 2.89 కోట్లు, పశ్చిమ బెంగాల్‌లో 91 లక్షలు, తమిళనాడులో 74 లక్షలు, గుజరాత్‌లో 68 లక్షలు, మధ్యప్రదేశ్‌లో 34 లక్షల ఓటర్ల పేర్లు తొలగించబడినట్లు తెలిపారు.తమిళనాడులో స్టాలిన్ పోటీ చేసిన నియోజకవర్గంలో దాదాపు 71 వేల ఓట్లు తొలగించబడ్డాయని, ఆయన 8 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారని పేర్కొన్నారు. అలాగే మమతా బెనర్జీ పోటీ చేసిన భవానీపూర్ నియోజకవర్గంలో 44 వేల ఓట్లు తొలగించబడ్డాయని, ఆమె 15 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారని గుర్తు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునికి ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సన్మానం



**వలిగొండ జూన్ 13(ప్రజాజ్యోతి న్యూస్):**

వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన బత్తిని సహదేవ్ గౌడ్ ను ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కమిటీని వేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉద్యమకారుల ఫోరం నాయకుడు బత్తిని సహదేవ గౌడ్ ను అధ్యక్షునిగా నియమించడం పట్ల ఆయన వర్షం వ్యక్తం చేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు సహదేవ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాట తప్పకుండా నెరవేరుస్తుందని, తనను సన్మానించిన ఉద్యమకారుల ఫోరం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, ఫోరం గౌరవ అధ్యక్షుడుకళ్లెం లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ, చిలుగూరిసత్తిరెడ్డి, బత్తిని రవీందర్, మల్లం వెంకటేశం,బొడిగేసుదర్శన్, కదిరేని స్వామి,కొండూరు సత్తయ్య,దండ మల్లికార్జున్, సుంకి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనతో పల్లెలకు కొత్త వెలుగు

### జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజి గౌడ్

**గరిడేపల్లి,జూన్ 13(ప్రజా జ్యోతి):**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మౌలిక వసతులే పునాది అని, ప్రభుత్వం గ్రామాల రూపురేఖలు మార్చే దిశగా కృషి చేస్తోందని జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజి గౌడ్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామానికి నూతన పంచాయతీ భవనం మంజూరైందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని,గ్రామాల రూపురేఖలు మార్చే దిశగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ కీత కళ్యాణ్,పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ బాల్దూరి సందీప్,మాజీ సర్పంచులు కడప దేవదానం,దోసపాటి స్వరూపా భిక్షం,గుండు శంబయ్య పాల్గొన్నారు.



# ఆక్రమణలు తొలగించి.. తోవను పునరుద్ధరించాలి

### - దేవలమ్మ నాగారంలో చెరువు దారి మూసివేతపై యాదవ పెద్దల ధ్వజం
### - రైతుల తీరుతో మూగజీవాలకు తప్పని తిప్పలు
### - రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్

**చౌటుప్పల్, జూన్ 13 ( ప్రజా జ్యోతి )**

: దేవలమ్మ నాగారం గ్రామంలో పశువులు చెరువుకు వెళ్లే దారి ఆక్రమణకు గురైందని స్థానిక వార్డు మెంబర్ పాక రాము యాదవ్ ఆరోపించారు. శనివారం యాదవ కుల పెద్దలతో కలిసి ఆయన దేవలమ్మ నాగారం చెరువును సందర్శించి, ఆక్రమణకు గురైన దారిని పరిశీలించారు.ఈ సందర్భంగా పాక రాము యాదవ్, రసాల జంగయ్య యాదవ్, రావుల శ్రీశైలం యాదవ్లు మాట్లాడుతూ.. గ్రామంలోని సర్వే నంబర్లు 379, 380 గుండా పూర్వం నుంచి పశువులు చెరువుకు వెళ్లే సాంప్రదాయక దారిని కొందరు రైతులు మళ్ళు అచ్చు కట్టి, పూర్తిగా ఆక్రమించుకున్నారని మండిపడ్డారు. దారిని మూసివేయడంతో పశువులను నీటి కోసం చెరువుకు తీసుకెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికితోడు పశువుల విశ్రాంతి కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిని సైతం కొందరు ఆక్రమించేశారన్నారు.?గ్రామ ప్రజల, పశుపోషకుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. వివాదాస్పద స్థలాన్ని పరిశీలించి, అక్రమ ఆక్రమణలను తక్షణమే తొలగించాలని, పశువుల రాకపోకలకు





ఇబ్బంది లేకుండా పూర్వపు దారిని పునరుద్ధరించాలని కోరారు. ఈ సమస్యను అధికారులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ? కార్యక్రమంలో జెనిగాల నరసింహ, పెంబళ్ళ యాదయ్య, దేశట్ల నరేష్,గుడ్డేటి నరసింహ,పెంబళ్ళ శ్రీశైలం, పెంబళ్ళ జంగయ్య, జెనిగల శ్రీశేలం, రావుల జంగయ్య, వల్లముల కిష్టయ్య, పెంబళ్ళ పెద్ద జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్‌లో ఘోర ప్రమాదం

### ప్రమాదం మహిళ మృతి,భర్తకు తీవ్ర గాయాలు
### వీకెండ్ ప్రయాణంలో మృత్యుపాశం

**నాగార్జునసాగర్ జూన్ 13 ప్రజా జ్యోతి**



నాగార్జునసాగర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నాగార్జునసాగర్ విజయపురి పట్టణ ఎస్ఐ సతీష్ తెలిపిన విరాల ప్రకారం పైలాన్ కాలనీ శ్మశానవాటిక సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా,ఆమె భర్త ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు,సనత్‌నగర్‌కు చెందిన పాలపర్తి శ్రీనివాసరావు (66), ఆయన భార్య,కాత్యాయని (55) కలిసి శనివారం ఉదయం సుమారు 8.45 గంటల సమయంలో స్విఫ్ట్ డిజైర్, మహీంద్రా థార్ వాహనం బలంగా ఢీకొట్టుకోవడంతో స్విఫ్ట్ డిజైర్ కారు తీవ్రంగా దెబ్బతింది.ఈ ప్రమాదంలో కారులో ఉన్న పాలపర్తి కాత్యాయని తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఆమె భర్త శ్రీనివాసరావుకు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే విజయపురి టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.తీవ్రంగా గాయపడిన శ్రీనివాసరావును వెంటనే నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని ప్రభుత్వ కమలా నెహ్రూ ఆసుపత్రికి తరలించామన్నారు ప్రస్తుతం ఆయన అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నారు.ప్రమాద తీవ్రత కారణంగా ఆయన తీవ్ర షాక్ గురై,మాట్లాడలేని స్థితిలో ఉన్నట్లు వైద్యులు తెలిపారు,ప్రమాదం అనంతరం కాత్యాయని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు.ఈ ఘోర ప్రమాదంపై విజయపురి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





# పాఠశాలల ప్రారంభంతో.. తల్లిదండ్రుల జేబుకు చిల్లు!

**భూదాన్ పోచంపల్లి, జూన్ 13 (ప్రజాజ్యోతి):**

వేసవి సెలవులు ముగియడంతో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థుల్లో ఉత్సాహం కనిపిస్తుండగా, తల్లిదండ్రుల్లో మాత్రం పెరుగుతున్న విద్యా ఖర్చులు ఆందోళన కలిగిస్తున్నాయి. స్కూల్ ప్రారంభం అంటేనే యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, షూలు, సాక్స్, బెల్టులు, టైలు, వాటర్ బాటిళ్లు, లంచ్ బాక్స్‌లు, స్టేషనరీ సామగ్రి కొనుగోలు చేయాల్సి రావడంతో కుటుంబాలపై ఒక్కసారిగా వేల రూపాయల భారం పడుతోంది. ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, రవాణా ఛార్జీలు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో అదనపు వసూళ్లు జరుగుతున్నాయని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలు చదువుతుంటే వారి విద్య కోసం నెలవారీ ఆదాయంలో అధిక భాగం ఖర్చవుతోందని చెబుతున్నారు. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు, విద్యుత్ చార్జీలు, ఇతర కుటుంబ ఖర్చులు కూడా పెరగడంతో మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. పిల్లల చదువుకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో కొందరు అప్పులు చేసి అయినా అవసరమైన వస్తువులు కొనుగోలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందుతున్నప్పటికీ, అవి అందే వరకు తాత్కాలికంగా అవసరమైన వస్తువులను తల్లిదండ్రులే సమకూర్చుకోవాల్సి వస్తోందని వారు చెబుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అయితే ప్రతి ఏడాది ఫీజులు, ఇతర ఛార్జీలు పెరుగుతుండటంతో విద్యాభారం రోజురోజుకూ అధికమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త విద్యా సంవత్సరం పిల్లల్లో కొత్త ఆశలు నింపుతుండగా, తల్లిదండ్రులకు మాత్రం ఖర్చుల భారాన్ని గుర్తు చేస్తోంది. విద్యను వ్యాపారంగా కాకుండా సేవగా చూడాలని, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల




నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ఎంతటి కష్టమైనా భరిస్తామని చెబుతూనే, పెరుగుతున్న విద్యా ఖర్చులు తమ ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తున్నాయని వాపోతున్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల మండల ఫోరం ఏర్పాటు

## అధ్యక్షుడిగా నిమ్మ శేఖర్ రెడ్డి నియామకం

**ఆలేరు జూన్ 13 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో "ఊరు చిన్నది -- ఉద్యమం పెద్దది"గా పేరుగాంచిన ఉద్యమ గడ్డపై తెలంగాణ మలిదశ ఉద్యమకారుల మండల ఫోరంను శనివారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ఫోరం అధ్యక్షుడిగా నిమ్మ శేఖర్ రెడ్డిని నియమించారు. ఈ నియామక కార్యక్రమం తెలంగాణ మలిదశ ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం అధ్యక్షులు పూస శ్రీను అధ్యక్షతన నిర్వహించబడింది. కార్యక్రమంలో రాష్ట్ర ఫోరం కోశాధికారి బుడిగె ఐలయ్య, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు, మలిదశ ఉద్యమకారులు జోరుక ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, ఉద్యమకారులు చాడ శశిధర్ రెడ్డి, ముత్తిరెడ్డిగూడెం నాటి రాజకీయ జేఏసీ చైర్మన్ పసునూరి నరసింహులు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మలిదశ ఉద్యమకారుడు ఆడెపు శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ముత్తిరెడ్డిగూడెం నాటి రాజకీయ జేఏసీ చైర్మన్ పసునూరి నరసింహులు ఆరోగ్యం బాగోలేకపోవడంతో నాయకులు ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫోరం అధ్యక్షులు పూస శ్రీను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం జరిగేలా ఫోరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యమకారుల హక్కుల సాధన, సంక్షేమం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# రంగాపురం వాసికి గిన్నిస్ బుక్‌లో చోటు

## - అరుదైన ఘనత సాధించిన సైదులు

## - అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటిన సైదులు

**గరిడేపల్లి,జూన్ 13,(ప్రజా జ్యోతి):**

అదొక మారుమూల గ్రామం.... కుటుంబ నేపథ్యం కూలి పని చేసుకుంటూ జీవనం సాగించే కుటుంబం..... ఆ మారుమూల గ్రామంలో ఐదవ తరగతి వరకు చదివి.... అనంతరం సూర్యాపేట పట్టణంలో ఒక ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న ఒక యువకుడు సాధించిన ఘనత ఇది..... నిరుపేద కుటుంబంలో పుట్టి..... తన ఇష్టమైన మ్యూజిక్ కీబోర్డు ప్లే లో ప్రతిభను చాటి నేడు గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించి ఆ గ్రామానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చి ఆదర్శంగా ఆ యువకుడు నిలిచాడు.... గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన నకిరేకంటి సైదులు (హబెలు) అనే యువకుడు కీబోర్డ్ సంగీత పోటీలలో గిన్నిస్ బుక్ అవార్డు గెలుచుకున్నారు.... వివరాల్లోకి వెళితే.... ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన హైదరాబాదులో అంతర్జాతీయ స్థాయిలో కీబోర్డు సంగీత పోటీలను నిర్వహించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించగా, 22 దేశాల నుంచి వేలమంది కీబోర్డ్ సంగీతకారులు ఆగకుండా గంటసేపు వాయిస్తూ పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ చూపిన 777 మందిని గిన్నిస్ వరల్డ్ రికార్డుల కోసం ఎంపిక చేశారు. ఎంపిక చేసిన వారిలో గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన నకరికంటి సైదులు ఉండటం విశేషం. కేవలం పదవ తరగతి మాత్రమే చదివి అనంతరం కీబోర్డు పట్ల ఆసక్తితో విజయవాడకు వెళ్లి అక్కడ హల్లెల్ మ్యూజిక్ సంస్థలో ఉచితంగా కీబోర్డ్ ప్లే నేర్చుకున్నాడు. మొదటినుంచి కూలి పని చేసుకుంటూ జీవనం సాగించే సైదులు కుటుంబం ప్రస్తుతం తండ్రి పాస్టర్ గా పనిచేస్తుండగా, సైదులు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ లో ఒక పెట్రోల్ బంకులు మేనేజర్ గా ప్రస్తుతం పని చేస్తున్నట్లు తెలిపారు. రంగాపురం గ్రామానికి చెందిన నకరికంటి వెంకన్న, నాగమ్మ ల పెద్ద కుమారుడు నగరికంటి సైదులు (హేబెలు) ఉత్తమ ప్రతిభను చాటి అంతర్జాతీయ స్థాయిలో గ్రామానికి గుర్తింపు తేవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. హల్లెల్ మ్యూజిక్ వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి గిన్నిస్ సర్టిఫికెట్ అందించి అభినందించారు. ప్రతిభ చాటిన సైదులు కుటుంబ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు, యువకులు ప్రత్యేక అభినందించారు.




# ఆపదలో ఉన్నవారికి అండగా సంకల్ప్ ఫౌండేషన్

## --నక్క శ్రీనుకు రూ.5,000 ఆర్థిక సహాయం

**హుజూర్ నగర్ జూన్ 13 (ప్రజా జ్యోతి)**

పట్టణ పరిధిలోని 14వ వార్డుకు చెందిన నక్క శ్రీను ప్రమాదవ శాస్తు చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయన కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న సంకల్ప్ ఫౌండేషన్ అధ్యక్షుడు కుక్కల వేణు ప్రసాద్, ఉపాధ్యక్షుడు అనంత నరేష్ ఫౌండేషన్ సభ్యులు సహకారంతో శనివారం ఫౌండేషన్ సభ్యులు ఇందిరాల నరేష్ ఆధ్వర్యంలో బాధితునికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యుడు నరేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇందిరాల నరసింహారావు, శివ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.




సంకల్ప్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను స్థానికులు అభినందించారు.